# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 14-11-2025 పేజీలు : 10




# అడ్డులేదు అదుపు లేదు.. తొవ్వుడే తొవ్వుడు..

**- అధికారుల అండదండతో అక్రమ మొరం దందా.. దీనికి తోడు ఖద్దర్ చొక్కాల నేతలు..**

పర్వతగిరి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక రెవిన్యూ శివారు ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ మొరాన్ని ఇరిగేషన్ అధికారులు, రాజకీయ నేతల పేరు చేబుతు అక్రమంగా మోరం పక్క నున్న సంగెం, వరంగల్, నల్లబెల్లి, దుగ్గొండి, నెక్కొండ, నర్సంపేట తదితర మండలాలకు కు తరలిస్తున్నారు. ఇదేంటని అడిగిన వ్యక్తుల బెదిరించడం అక్రమ కేసులు బనాయించడం వారికున్న అలవాటు. ఇదే



రీతిలో ప్రశ్నించిన పత్రికల రిపోర్టర్ల పై ప్రవర్తించడం అధికారులు వత్తాసు పలకడం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులపై, అక్రమార్కులపై ఫిర్యాదు చేస్తామని రైతులు గ్రామస్తులు అన్నారు. తీసుకున్న పర్మిషన్ రవ్వంత అయితే తొవ్వేది కొండంత అన్న విధంగా పది డంపర్లు రెండు హిటచ్చి మిషన్లతో తీసుకున్న అనుమతులకు అధికంగా తరలిస్తున్న మొరం దందాకు ఇరిగేషన్ ఉద్యోగి ని పెట్టి ట్రిప్పుల లెక్క రాపించడం విడ్డురంగా ఉందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

మిగతా 7లో...




# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

6 లో..

**- ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం**

**- పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

# విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల వికాసానికి 'స్ఫూర్తి' కార్యక్రమం

**- మానసిక దృఢత్వంతో ఏదైనా సాధ్యం**

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

వరంగల్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి): విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, మానసిక దృఢత్వం పెంపొందించేందుకు 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. గురువారం వరంగల్ నగర పరిధి రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, జిల్లా పరిషత్తు సీఈఓ మరియు ఇంచార్జి డీఆర్డీఓ రామిరెడ్డి పాల్గొన్నారు.

మిగతా 5లో...



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

## సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, నవంబర్ 13,(ప్రజా జ్యోతి):** నడి కూడా మండలంలోని. చర్లపల్లి, పులిగిల్ల ,రాయపర్తి, నర్సక్కపల్లి,చౌటుపర్తి, నడికూడ ,ధర్మారం, కంఠాత్మకూర్ గ్రామాలలో 1కోటి43 లక్షలతో చేపట్టిన సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకముందు వెంకటేశ్వర్లపల్లి గ్రామం నుండి నర్సింగాపూర్ గ్రామం వరకు ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని తెలిపారు.అలాగే వెంకటేశ్వర్ల పల్లి, నార్లాపూర్, రాయపర్తి, చర్లపల్లి, నడికూడ గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

**ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్**




**పరకాల, నవంబర్ 13,(ప్రజా జ్యోతి):**బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ డిమాండ్ చేశారు. పరకాల పట్టణ బస్టాండ్ వద్ద రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు జరిగిన బీసీ ధర్మ పోరాట దీక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.దీక్షకు పద్మశాలి సంఘం నాయకుడు పోరండ్ల సంతోష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ నాయకులు సోదా రామకృష్ణ, మడికొండ శ్రీనులు ప్రారంభించారు. బీసీలకు మద్దతుగా పరకాల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగిన దీక్షను బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస చారి నిమ్మరసం ఇచ్చి ముగింపజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టి సెల్ నియోజకవర్గం ప్రెసిడెంట్ పాలకుర్తి శ్రీనివాస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు మార్క రఘుపతి గౌడ్, బండి సదానందం గౌడ్, కోడెల శ్రీనివాస్, మడికొండ సంపత్ కుమార్, సయ్యద్ మక్బుల్, దండ్రె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన ప్రభుత్వం

**-వరదలో బురద రాజకీయాలు చేయడం సిగ్గుచేటు-గతంలో ఫోటోలకు పరిమితం**

**-సాయం అందించడంలో ప్రభుత్వ చిత్తశుద్ధి కనపడింది**

**-జిల్లా ప్రజల పక్షాన మీడియా సమావేశంలో ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు.**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13,(ప్రజా జ్యోతి):** వరదల కారణంగా దెబ్బతిన్న ఇళ్లకు ప్రభుత్వం సత్వరమే ఆర్థిక సహాయం అందివచడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఈ మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీ కే ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ లతో కలసి మాట్లాడారు.మొంథా తుఫాన్ కారణంగా హనుమకొండ, వరంగల్, కాజీపేట ప్రాంతాల్లో తీవ్రంగా దెబ్బతిన్న ప్రజల ఇళ్లకు నష్టపరిహారం మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఇళ్లను ముఖ్యమంత్రి గారే క్షేత్ర స్థాయిలో పరిశీలించి, బాధితులకు అండగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇచ్చిన మాట ప్రకారం అనతికాలంలోనే వరద సహాయం అందజేశారు.మొత్తం రెండు జిల్లాలకు గాను హనుమకొండ జిల్లాకు రూ. 7.03 కోట్లు, వరంగల్ జిల్లాకు రూ. 5.05 కోట్లు,మొత్తం రూ. 12.08 కోట్ల వరద సాయం మంజూరు చేయడం జరిగింది. ప్రత్యేకంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 48 కాలనీలు నీట మునిగాయి. మొత్తం 4,790 ఇళ్లు వరద నీటిలో దెబ్బతిన్నాయి. ఆ నష్టానికి ప్రభుత్వం రూ. 7,18,50,000 నిధులు విడుదల చేసింది. ఈ సంఖ్యలు కేవలం అంకెలు కాదు ఇవి ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. అక్టోబర్ 31న వర్షాలు పడితే, నవంబర్ 11 నాటికే నిధులు నేరుగా మంజూరు చేయడం ఇది మా ప్రభుత్వ స్పందన ఎంత వేగంగా ఉందో చెప్పే సాక్ష్యం ఇది. మునుపటి ప్రభుత్వాల కాలంలో ఇలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు, కేవలం పేపర్ ప్రకటనలతోనే హామీలు ఇచ్చి, ప్రజల కష్టాలను మరచిపోయారు. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కాదు, చర్యలతో చూపిస్తోంది. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇవి శ్రీనివాస్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు , కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ వరదలను తట్టుకునేలా ప్రత్యేక కార్యాచరణ

**నందిహిల్స్ కాలనీలో ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్ పర్యటన**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13,(ప్రజా జ్యోతి):**భవిష్యత్ లో అకాల వర్షాల ప్రభావం వల్లనష్టాలుసంభవించకుండా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. గురువారం రోజున నగర మేయర్ గుండు సుధారాణి, నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి 31 వ డివిజన్ హంటర్ రోడ్డులోని నందిహిల్స్ కాలనీలో పర్యటించారు. పై నుంచి వచ్చే కాలనీ నీరు వెళ్లి నాలాను నిశితంగా పరిశీలించారు. భవిష్యత్ కాలంలో ఎటువంటి వరదలు వచ్చినా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిళ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మోహన్ రావు, టీపీసీసీ జగన్ మోహన్ రెడ్డి, కాలనీ పెద్దలు ఎల్.వి సుబ్బరాజు, పోగాకుల శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ గొంది జగన్, పసునూటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ధర్మ పోరాట దీక్ష ను ప్రారంభించిన సోదా



పరకాల, నవంబర్ 13,(ప్రజా జ్యోతి):పరకాల పట్టణం బస్టాండ్ కూడలి వద్ద బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (బిసి.జేఏసీ) ఆధ్వర్యంలో "బీసీల ధర్మ పోరాట దీక్ష" కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించిన ఆల్ ఇండియా వాల్మీకి యూత్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సోదా రామకృష్ణ .దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారంగా కుల గణన చేసి బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి హామీ, రాజకీయాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తూ శాసనసభలో తీర్మానం చేసి ఆమోదం నిమిత్తమై గవర్నర్ కు పంపగా గవర్నర్ ఆ బిల్లును పెండింగ్ పెట్టి కాలయాపన చేసిన కూడా మరి ఒక ఛాలెంజిగా తీసుకొని జీవో విడుదల చేయడం జరిగింది. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రావలసిన హక్కు రిజర్వేషన్లకు ఆ చట్టాన్ని ఉక్కు కవచం లెక్క చేయాలంటే పార్లమెంటులో ఈ శీతాకాల సమావేశాల్లోనే నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న బీసీ బిడ్డలకు అందరికి కూడా విద్య, ఉద్యోగ హామీ రాజకీయాలలో అన్ని ప్రభుత్వ పథకాలలో 42 శాతం ఇచ్చేటట్లు పార్లమెంట్ లో శీతాకాల సమావేశాల్లోనే బిల్లు పెట్టి మరి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఆముదాలపెల్లి మల్లేష్ గౌడ్, టి పి సి సి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మడికొండ శ్రీను, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పద్మశాలి సంఘం నాయకులు పోరండ్ల సంతోష్, సమన్వయ కమిటీ సభ్యులు ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, సీతారాంపూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు నల్లెల్ల అనిల్ కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోడెల శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు బండి సదానందం గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు మార్క రఘుపతి గౌడ్, రజక సంఘం అధ్యక్షుడు మాదాసి రామ్మూర్తి, వడ్ల సంఘం నాయకులు బాలాజీ స్వామి, కామారెడ్డి పల్లె బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోడెల సతీష్, ముదిరాజ్ సంఘం నాయకులు దామ అనిల్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొమ్మాటి సతీష్, రాయపర్తి శ్రీధర్, బిసి జాయింట్ రియాక్షన్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి హాజరైన అభ్యర్థులు

### ఆర్మీ నిబంధనల మేరకు రిక్రూట్మెంట్



హనుమకొండ 13 నవంబర్ (ప్రజాజ్యోతి): హనుమకొండ లోని జేఎన్ఎస్ లో ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ కొనసాగుతుంది. ఆర్మీలో నియామకాలకు సంబంధించి ఆర్మీ అధికారులు రిక్రూట్మెంట్ ర్యాలీకి హాజరైన అభ్యర్థులకు గురువారం రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలను నిర్వ హించారు. జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, సూర్యాపేట జిల్లాలకు చెందిన 786 మంది అభ్యర్థులు ఆర్మీ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులు కాగా వారికి హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ లో రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్, తదితర పరీక్షలను నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, సూర్యాపేట జిల్లాల చెందిన 786 మంది అభ్యర్థులకు గాను 598 మంది అభ్యర్థులు హాజరై ఆర్మీ నిర్వహించిన రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షల్లో పాల్గొన్నారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఎంపికలు ఆర్మీ నియమ నిబంధనల మేరకు నిర్వహిస్తున్నారు.

# బీఆర్ఎస్వీ నాయకుడు రాకేష్ ను పరామర్శించిన సిరికొండ



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13,(ప్రజా జ్యోతి): బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడు గంద్రకోట రాకేష్ యాదవ్‌ను గురువారం రోజున న్యూశాయంపేటలోని వారి స్వగృహంలో శాసనమండలి ప్రతిపక్షనేత, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, గులాబీ శ్రేణులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాకేష్‌కు, వారి కుటుంబసభ్యులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రశ్నించే పౌరసమాజం, యువతపై అక్రమ కేసులు నమోదు చేయడం, పోలీసులతో కొట్టించడం ఏంటని విమర్శించారు.సీపీని కలిసి వినతిపత్రం అనంతరం భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం ప్రతినిధులపై గత రెండు సంవత్సరాల కాలంలో అయిన కేసుల వివరాలను తెలుపుతూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారిపై మోపిన అక్రమ కేసులపై విచారణ జరపాలని కోరారు. వినతిపత్రం అందజేశారు.



# ఢిల్లీ దిమ్మ తిరగేలా బీసీలు ఉద్యమించాలి

**కేంద్రం మెడలు వంచైనా బీసీ రిజర్వేషన్ సాధిస్తాం- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**దేశ సంపదలో సమాన వాటా దక్కాలంటే బీసీలకు రిజర్వేషన్లు తప్పనిసరి**

**మాజీ శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి**





హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13,(ప్రజా జ్యోతి): రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు అష్టాంగ కార్యక్రమాలలో భాగంగా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ సాధన కోసం... హన్మకొండలోని ఏకశిలా పార్క్ వద్ద బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన "బీసీల ధర్మ పోరాట దీక్ష" కార్యక్రమాన్ని జరిగింది. ఈ దీక్షను సామాజిక ఉద్యమ నాయకులు కూరపాటి వెంకటనారాయణ మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి బీసీల ధర్మపోరాట దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో అగ్రవర్ణాలు కూడా వారి జనాభా ప్రకారం వారికి రిజర్వేషన్లు అనుభవిస్తుంటే, జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు మాత్రం బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్లను కల్పించడంలో అగ్రవర్ణాల పార్టీలు కుట్రలు చేస్తున్నాయని, బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తే, ఆధిపత్య కులాల పెత్తనం నడవదని భావించి బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఇక నుండి బీసీలు చేసే ఉద్యమాలతో ఢిల్లీ పెద్దల దిమ్మ తిరగాలేనని ఆయన బీసీలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంనికి మద్దత్తు తెలపడానికి వచ్చిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను తగ్గించి, బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసి, భూగర్భంలో కలిసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోది%శీ%పజేసిన బీసీ బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుంది. ఆలా ఐయ్యేతే బీజేపీ కాలగర్భంలో కలవడం ఖాయమన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాతో పాటు చట్టసభలలో రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ అనుకూలమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను కల్పించేందుకు సిద్ధంగా ఉందని, కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.బీసీ ధర్మ పోరాట దీక్ష కు మద్దతూగా వచ్చిన, మాజీ స్పీకర్ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూనాచారి, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ అంటూ, బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తామంటూ, ఎన్నికల ముందు వాగ్దానాలను ఇచ్చి బీసీల ఓట్లను దండుకొని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా కులగణన చేసి, బీసీలను మభ్య పెట్టేందుకు అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెడితే తాము మద్దతు ఇచ్చామని, అయినప్పటికీ రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చించి, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలంటే, అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం చేయడం ద్వారా చట్టబద్ధత కలుగదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్ష నేతలతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిని ఒప్పించాలని, లేకుంటే ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులతో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పార్లమెంట్ ను స్తంభింపజేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ లు డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను కల్పించాల్సిన కేంద్రం అడ్డుకుంటుందని, రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి ఏ పోరాటం చేయకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలను మభ్యపెడుతుందని వారు ధ్వజమెత్తారు. బీసీలంతా ఏకమై ప్రత్యేక తెలంగాణ ఉద్యమ తరహాలో ఏర్పడ్డ జేఏసీ మాదిరిగానే ప్రస్తుతం బీసీ జేఏసీ ఏర్పడిందని, అదే తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ జేఏసీని ముందుకు తీసుకెళుతున్న నాయకులకు తమవంతు పూర్తి సహకారం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, బీసీ జేఏసీ నాయకులు కూరపాటి వెంకట్ నారాయణ, డా. కూరపాటి రమేష్, వీరస్వామి, గద్దం భాస్కర్, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, దొడ్డేపల్లి రఘుపతి, ఎల్లయ్య, సాయిని నరేందర్, తాడిశెట్టి క్రాంతి కుమార్, వల్లాల జగన్, చాపర్తి కుమార్ గాడ్గే, జాగృతి శ్రీశైలం, డాక్టర్ జగదీష్ ప్రసాద్, ఎర్రబోజు బిక్షపతి, చోల్లేటి కృష్ణమాచారి, గిరిబోయిన రాజయ్య యాదవ్, చంద మల్లయ్య, అరె కటిక సురేష్, వేముల మహేందర్ గౌడ్, కాసగాని అశోక్ గౌడ్, భీమగాని యాదగిరి గౌడ్, గొట్టే మహేందర్, తేల్ల సుగుణ, కిషోర్, చాగంటి రమేష్, మౌనిక తదితరులు ఈ దీక్ష లో పాల్గొన్నారు.

# పత్తి రైతుల సంఘం ఆధ్వర్యంలో మహాధర్నాను జయప్రదం చేయండి

### తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భూక్యా చందు నాయక్



**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 13**

జనగామ:పత్తి రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని నవంబర్ 14వ తేదీన చలో వరంగల్ సిసిఐ రీజనల్ కార్యాలయం ఎదుట మహా ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఏరియాలో తెలంగాణ పత్తి రైతుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పత్తి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ తేమతో నిమిత్తం లేకుండా సీసీఐ ద్వారా రైతుల పత్తి పంటను కొనుగోలు చేయాలని, రైతులు పండించిన పత్తి పంటను ఎక్కడైనా స్వేచ్ఛగా విక్రయించే అవకాశం కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం విదేశాల నుండి దిగుమతి చేసుకునే పత్తిపై 11 శాతం సుంకాన్ని ఎత్తివేయడాన్ని వెనక్కి తీసుకోవాల కపాస్ కిసాన్ యాప్ వలన కౌలు రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున యాప్ అమలు వెనక్కి తీసుకోవాలని ఈ యాప్ అమలు చేయడం వలన ఒక్కొక్క మిల్లు రోజువారి నిలువ కొనుగోలు చేసిన తర్వాత ఎక్కువ రైతులొస్తే రోజుల తరబడి సీసీ కేంద్రాల వద్ద వెయిటింగ్ చేయడం వలన రైతులకు ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెరిగి నష్టపోతున్నారని, సీసీఐ ఆధ్వర్యంలో గతంలో మాదిరిగా ప్రతి ఎకరాకు 12 క్వింటాల్ పత్తిని కొనుగోలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఎకరాకు కేవలం 7 క్వింటాల్ కొనుగోలు చేయాలని నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు 475/- బోనస్ అమలు చేయాలి. మ్యాపింగ్ పేరుతో కాటన్ మిల్లుల దగ్గరలో ఉన్న గ్రామాల రైతులను సుదూర ప్రాంతాలకు పంపడం వలన ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు పెరిగి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కావున అట్టి మ్యాపింగ్ పద్ధతిని సిసిఐ విరమించుకోవాలని %ా1,ా2,ా3,ా4,ా%5 నిబంధనల పేరుతో మిల్లర్లను కట్టడి చేయడంలో పేరుతో రైతులకు దగ్గర ఉన్న మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులకు ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెరిగి ఇబ్బంది పెడుతున్నారని అదేవిధంగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్తి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ మంగ బీరయ్య పత్తి రైతులుఅంగడి ఎల్లయ్య ఉర్సుల మల్లయ్య కవిడే ఆంజనేయులు కర్రె రాములు బాలమైన రాములు బక్క అశోక్ అనుగంటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**వరంగల్ సిటీ, నవంబర్ 13(ప్రజాజ్యోతి):**

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ నిధుల వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ డీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక టీమ్ ఎంజీఎం చేరుకొని రికార్డులను పరిశీలించారు. ఎంజీఎం ఆసుపత్రిలో 2021 నుంచి 2024 వరకు ఆరోగ్యశ్రీ ద్వారా చేసిన ఆపరేషన్లు వచ్చిన నిధుల వివరాలను రికార్డుల ఆధారంగా పరిశీలించారు. ఈ నిధులు అవసరమైన పనులకు కాకుండా అనవసరమైన పనులకు వెచ్చించినట్లు ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తనిఖీలను చేపట్టారు. ఈ నాలుగేళ్ల కాలంలో ఎంజీఎం ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కి సంబంధించి 30 కోట్లకు పైగా నిధులు ఆసుపత్రికి వచ్చాయి. ప్రతిరోజు ఈ పథకం కింద ఆసుపత్రిలో ఆపరేషన్లు చేస్తున్నారు. వీరికి సంబంధించిన నిధులు ఆసుపత్రి అభివృద్ధి కోసమే చేస్తారు. ఆపరేషన్ చేసిన వైద్యులకు ఫీజు కింద కొంత మొత్తం చెల్లిస్తారు. నిధుల ఖర్చు విషయంలో అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదు రావడంతో విజిలెన్స్ డిఎస్పి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈ తనిఖీలను చేశారు. సుమారు రెండు గంటల పాటు తమ



తనిఖీలను నిర్వహించి అవసరమైన వివరాలు, రికార్డులను పరిశీలించి సంబంధించిన పత్రాలను తీసుకువెళ్లారు. మిగతా వివరాలను అడిగినప్పుడు పంపించాలని వైద్యులను కోరినట్లు తెలిసింది. ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కి సంబంధించిన నిధుల వ్యవహారంపై విజిలెన్స్ టీమ్ వచ్చి పరిశీలించి వెళ్లారని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్రారెడ్డి తెలిపారు. ఇవన్నీ రొటీన్ గా జరిగే తనిఖీలేనని ఆయన తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలన కోసం వ్యాసరచన పోటీలు




**చెన్నారావుపేట నవంబర్13( ప్రజా జ్యోతి)**

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షేర్ ఎన్జీవో వారి సహకారంతో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఎంఈఓ బైరి సరళ అధ్యక్షతన జల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమెన్స్ హబ్ జనరల్ స్పెషలిస్ట్ హర్షిత మాట్లాడుతూ బాల్య వివాహల నిర్ములన ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించి టోల్ ఫ్రీ నెంబర్స్ 1098,181,14567,1930 గురించి తెలియజేశారు షేర్ ఎన్జీవో ప్రశాంతి మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలన చట్టం గురించి తెలియజేయడం జరిగింది డిసిపియు నుండి శ్వేత మాట్లాడుతూ పోక్సో యాక్ట్ మరియు నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించి తెలియజేశారు మరియు బాల్య వివాహాల నిర్మూలించడం గురించి వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, పిల్లలు పాల్గొన్నారు

## చెన్నారావుపేట ఎమ్మార్వోను సత్కరించిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు



**చెన్నారావుపేట నవంబర్13 (ప్రజాజ్యోతి)**

చెన్నారావుపేట మండలం కు చెందిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు , గురువారం ( 13 నవంబర్ 2025 ) రోజున చెన్నారావుపేట మండల తహసిల్దార్ దిల్వార్ మహమ్మద్ హబీబ్ అలీ ని ఘనంగా సత్కరించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ , వారి సమస్య పట్ల సానుకూలంగా స్పందించి , వారి సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు ఉన్న వారి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయో వృద్ధుల సంక్షేమం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ మరియు వరంగంటి మల్లయ్య, స్వామి, కృష్ణమూర్తి ,కంది నారాయణ రెడ్డి, నరసింహ చారి, బాబు, తోట ఆనందం, ముత్యం సాంబయ్య, అడప సత్తయ్య, గట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావుపేట నవంబర్ 12(ప్రజా జ్యోతి)**

చెన్నారావుపేట మండలంలోని చెరువుకొమ్ము తండా గ్రామం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భూక్య కొమ్మాలు - లలిత దంపతుల కుమారుడు గణేష్ - గీత ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న .మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్. సొసైటీ చైర్మన్ మురహరి రవి.మండల నాయకులు బోడ బద్దు నాయక్ . మండల ఉపాధ్యక్షులు బానోత్ గణేష్. భూక్య కీమా నాయక్ . మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్. మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్ . కందికొండ విజయ్. భాషబోయిన సాంబయ్య.రామలింగం. భూక్య ఉమ్ల.స్వామి.కీర్య నాయక్. లచ్చిరాం. రమేష్ .గుగులోతు వీరన్న.బోడ సాగర్. కర్రీ శ్రీను .మాజీ వార్డ్ మెంబర్లు.గ్రామ నాయకులు.పార్టీ నాయకులు, కార్యకర్తలు.ముఖ్య నాయకులు. తదితరులు పాల్గొన్నారు

## కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీలోకి ఎన్నికైన తాటి లచ్చులు గౌడ్

**కన్నాయిగూడెం నవంబర్ 13(ప్రజాజ్యోతి)**



ఈనెల 8 న జరిగిన కల్లు గీత కార్మిక సంఘం జిల్లా మహా సభ లో జిల్లా కమిటీ లోకి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనితెలిపారు నా మీద నమ్మకం తో జిల్లా కమిటీ లోకి తీసుకున్నందుకు జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్. జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లకు మరియు జిల్లా లోని గీత కార్మికులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సమస్య ల పరిష్కారం కొరకు నిరంతరం పనిచేస్తామని జిల్లా కమిటీ సభ్యులు తాటి లచ్చులు గౌడ్ అన్నారు.

# సిపిఐ రాష్ట్ర ఉత్సవాలను జయప్రదం చేయండి

**- సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలు - సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

**ఎల్కతుర్తి నవంబర్ (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండలం కేంద్రంలో శనిగరపు రాజకుమార్ అధ్యక్షతన.ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, హసన్పర్తి సిపిఐ మండలాల ముఖ్య సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి హాజరై మాట్లాడుతూ, భారతదేశ గడ్డపై100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలిత గర్జించిన పార్టీ సిపిఐ అని ఆంగ్లేయులకు వ్యతిరేకంగా స్వతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన సిపిఐ పార్టీని నిషేధించింది కాన్పూర్ మీరట్ పెషవర్ లాహోర్ తదితర కుట్ర కేసులను బనాయించి నాయకులను కార్యకర్తలను జైలలో పెట్టి నిర్బంధించి కూడా స్వాతంత్రం వచ్చే వరకు అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని నాటి నుండి నేటి వరకు వ్యభిచారికి బానిసత్వానికి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, పెట్టుబడుదారి కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మికులకు కర్షకులకు పేదలకు అండగా నిలిచి విద్య వైద్యం కూడు నీడ అందాలని నినదించిన పార్టీ సిపిఐ ఎన్నో విజయాలు సాధించిన ఆదరించాలని చరిత్రను ప్రజలకు అందించాలని కులాలకు, మతాలకు అతీతంగా మతోన్మాదులకు వ్యతిరేకంగా భారతదేశంలో అందరూ సమానంగా బతకాలని కోరిన పార్టీ సిపిఐ అని తెలంగాణలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరల గడిలను పడగొట్టి 10 లక్షల ఎకరాలను పేదలకు పంచింది 3000 గ్రామాలను విముక్తి చేసి 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను రక్త తర్పణం చేసిన చరిత్ర ప్రపంచ చరిత్ర కలిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఈ ప్రాంతంలో మరువలేనిది 18 సంవత్సరాల నిండిన యువతకు ఓటు హక్కు కోసం ఉద్యమం నడిపినది సిపిఐ పార్టీ బ్యాంకులను జాతీయం చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని నిరంతర ఉద్యమాలు చేస్తున్నారు.2014 ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు అందిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని 100



రోజులలో నిత్యవసర ధరలు తగ్గిస్తామని రైతులను రెట్టింపుఆదాయాన్ని అందిస్తామని చెప్పి తుంగలో తొక్కిందని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటుకు పెట్టుబడిద కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ రాజ్యాంగంను కాపాడు కోసం భోజనం చేతలను చూస్తూ కార్యకర్తలు కృషి చేయాలని, కోరారు.సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఈనెల 18,19 జిల్లాలో కొనసాగే సిపిఐ రాష్ట్ర బస్సు జాతకు,సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కలవేని శంకర్ నాయకులు మార్వాక అనిల్ కుమార్,మణికంఠ రెడ్డి తదితరులుఈ జాతకు నాయకత్వం వేస్తున్నారు కావున అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు,కరే లక్ష్మణ్,శంకరప్ప రాజ్ కుమార్,నేదునూరి రాజమౌళి, జక్కు రాజు గౌడ్,మంచాల రమాదేవి,నకిర్త ఓదెలు,నెల్లైం నారాయణ,మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి,మోతే లింగారెడ్డి,ఆదరి రమేష్, నిమ్మల మనోహర్,మద్రి విజయ్,గడ్డం రాజనర్సు, చంద్రమౌళి,ముండయ్య,గడ్డం లలిత,బొంత మల్లన్న, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల వికాసానికి 'స్ఫూర్తి' కార్యక్రమం

**మానసిక దృఢత్వంతో ఏదైనా సాధ్యం - వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**






**వరంగల్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):**
విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, మానసిక దృఢత్వం పెంపొందించేందుకు 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. గురువారం వరంగల్ నగర పరిధి రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, జిల్లా పరిషత్తు సీఈఓ మరియు ఇంచార్జి డీఆర్డీఓ రామిరెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ.. భయాన్ని జయిస్తే ఏదైనా సాధించవచ్చని, నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని క్రమశిక్షణతో చదవాలని సూచించారు. అనంతరం మానసిక దృఢత్వాన్ని పెంపొందించే మూడు షార్ట్ ఫిల్మ్‌లను విద్యార్థులతో కలిసి వీక్షించి, వాటిలోని నీతిని విద్యార్థుల నుంచే రాబట్టారు. విద్యార్థుల్లో ధైర్యం, ఆత్మస్థైర్యం పెరిగితేనే నిజమైన సృజనాత్మకత వికసిస్తుందని అన్నారు. శారీరకాభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. జిల్లా వ్యాప్తంగా నేడు సుమారు 100 పాఠశాలల్లో అధికారులు, విశ్రాంత ఉపాధ్యాయులు, వివిధ రంగాల నిపుణులు పాల్గొని విద్యార్థుల్లోని భయాన్ని తొలగించడం, పోటీ భావనను పెంపొందించడం, ఒత్తిడిని అధిగమించడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని త్వరలో ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలకు విస్తరించనున్నట్లు వెల్లడించారు. అంతకుముందు కలెక్టర్ పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, ఫిర్యాదు పెట్టె, మధ్యాహ్న భోజనం, రాగి జావా నాణ్యతలను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే నేరుగా ఫిర్యాదు పెట్టెలో వేయాలని విద్యార్థులకు సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు వనజ, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో స్ఫూర్తి.లైఫ్ స్కిల్స్ కార్యక్రమం

**విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి**

**జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి**



**నల్లబెల్లి/ నవంబర్ 13( ప్రజాజ్యోతి):** నల్లబెల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో గురువారం స్పెషల్ ఆఫీసర్ ఆవుల సునీత అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, ఎంపీడీవో శుభనివాస్ ఆధ్వర్యంలో స్ఫూర్తి. లైఫ్ స్కిల్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శుభనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే భావోద్వేగాలను సమర్థంగా అధిగమిస్తూ ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని ఏర్పరచుకుని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. కస్తూరి బాయి, మేరికం వంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవడమే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ఆటలలో పాల్గొనాలని సూచించారు. తదనంతరం జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి విద్యార్థులతో మాట్లాడి ఎస్.ఏ %×% పరీక్షల మార్కులను తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి మంచి మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలిస్తూ క్లాస్‌రూమ్‌లు, స్టోర్‌రూమ్, డైనింగ్ హాల్, వాష్‌రూమ్‌లు, మెనూ తదితర అంశాలను సమీక్షించారు.తరువాత జేసీ మేడం, ఎంపీడీవో సర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయమై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్, జ్యోతి ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# రోడ్ మరమ్మత్తులు చేపించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 12**



మాజీ ఉప ముఖ్యమంత్రి శాసన సభ్యులు కడి యం శ్రీహరి ఆదేశాల మేరకు ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ ప్రభావంతో జఫర్‌గడ్ మం డలంలోని హిమ్మత్ నగర్ సూరారం రోడ్లను తక్షణమే ఆర్ అండ్ బీ పంచాయతీరాజ్ శాఖకు ఆదేశించగా కడియం శ్రీహరి తాత్కాలిక నిధుల నుండి ...జఫర్‌గడ్ మండలం జఫర్‌గడ్ – హిమ్మత్ నగర్ – సూరారం వైపు వెళ్లే దారిలో రోడ్డు కుంగిన ప్రాంతాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి, పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి, సమస్యలను తెలుసుకుని, తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు చేపించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య రోడ్డు పనులు పూర్తి చేసినందుకు శాసనసభ్యులు కడియం శ్రీహరి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు...రోడ్డు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి రోడ్ మరమ్మత్తులు చేపించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.

# జి.ఎం.పి.ఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

**కొడకండ్ల నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :**
గొర్రెల మేకల పెంపకదారుల సంఘం (జి.ఎం.పి.ఎస్) కొడకండ్ల మండల నూతన కమిటీని గురువారం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గూడెల్లి కొమురయ్య (రామవరం), ఉపాధ్యక్షుడిగా నసుబాల నాగరాజు (మొండ్రాయి), కోట నరేష్ యాదవ్ (కొడకండ్ల), ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన శివకుమార్ ( రేగుల), కార్యదర్శులు చెన్నబోయిన యాకయ్య (ఏడునూతల), వల్లపు రవి (రంగాపూర్), సహాయ కార్యదర్శి పందుగ ఈదయ్య (లక్ష్మక్క పల్లి), పురుగుల నరేష్ (పాకాల), గుర్రం వెంకన్న (నర్సింగాపురం), కోశాధికారి జిట్టబోయిన సోమన్న (రంగాపురం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా నీరటి శ్రీకాంత్!



ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి నవంబర్ 13
ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం (రిజి. నం. 370/2012) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ గౌడ్,భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా నీరటి.శ్రీకాంత్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, కొత్త బాధ్యతల్లో నీరటి శ్రీకాంత్ ఫార్మసిస్టుల సంక్షేమం, ఉద్యోగ ఉపాధి అవకాశాల విస్తరణ కోరకు, ఫార్మసీ చట్టాల అమలు, రిజిస్టర్ ఫార్మసిస్టుల హక్కుల పరిరక్షణ, ప్రజల ఆరోగ్య రక్షణ వంటి అంశాలపై ప్రాధాన్యతతో పని చేయాలని సూచించారు! భూపాలపల్లి జిల్లాలో అన్ని మండలాలలో సంఘం కమిటీలు ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి కుర్మా శంకర్ మాట్లాడుతూ, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నీరటి శ్రీకాంత్ ను రిజిస్టర్ ఫార్మసిస్టుల సంక్షేమం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు విస్తరణ కోసం కృషి చేసే ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరి మెరుగు రాధాకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమ రాజశేఖర్, గట్టు అజిత్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మహమ్మద్ జాకీర్ పాషా, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తన్నీరు వేణు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మెర ప్రవీణ్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దళపతిరాజు సబిత, పరకాల రెవెన్యూ డివిజన్ అధ్యక్షులు మొర్రి పరుశురాములు, కుత్బుల్లాపూర్ మండల్ అధ్యక్షులు సంతోష్ పసునూరి, నీరటి శ్రీకాంత్ కు అభినందనలు తెలియజేశారు. శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గానికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తు. రిజిస్టర్డ్ ఫార్మాసిస్ట్ కాకుండా, ఎవరైనా మెడికల్ షాపుల్లో మందులు ఇవ్వడం చట్టవిరుద్ధమని సంఘం తరుపునా ప్రజలకు సోషల్ మీడియా ద్వారా అవేర్నేస్ కల్పిస్తామని, చట్టపరమైన అర్హత ఉన్నా ఫార్మాసిస్ట్ ఉన్నాడా అని అడిగి మందులు కొనండి.

అని ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని, ఫార్మసీ విద్యను పూర్తిచేసి, రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్లో రిజిస్టర్డ్ అయినవారే మందులు ఇవ్వడానికి అర్హులని, అర్హతలేని వ్యక్తి మందులు ఇస్తే, అది ఫార్మసీ చట్టం, ఔషధ నియంత్రణ చట్టం, మరియు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ప్రకారం నేరం అని. వినియోగదారుల హక్కుల ప్రకారం కూడా అర్హత లేని వ్యక్తి మందులు ఇస్తే, వినియోగదారుడు నష్టపరిహారం కోరవచ్చని, వీడియోలతో సాక్ష్యాలు సేకరించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటుంటామని నీరటి శ్రీకాంత్ హెచ్చరిక చేసారు. అర్హతలేని వ్యక్తులు "యజమాని కోసం" లేదా "జీతం కోసం" ఈ పని చేయకూడదని అన్నారు.

# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం
- పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క






ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):
ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న ముస్లిం కమ్యూనిటీ హాల్,50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లకు,15 లక్షల రూపాయలతో నిర్మించనున్న తెలంగాణ గెజిటెడ్ భవనానికి,10 లక్షల రూపాయలతో నిర్వహించనున్న నాన్ గెజిటెడ్ భవనానికి,గట్టమ్మ వద్ద మూడు కోట్ల 62 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న 33/11 తేదీ విద్యుత్ ఉపకేంద్రానికి జిల్లా కలెక్టర్ దివాకరతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు.అదేవిధంగా 61 లక్షల రూపాయల ఏర్పాటుచేసిన బండారుపల్లి జంక్షన్ సుందరీ కరణ పనులకు,ఐలవ్ యు ములుగు సింబల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ..తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మీ ఆడబిడ్డగా ఆదరించాలని కోరారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కొరత కారణంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేయలేక పోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ,నేడు మంత్రిగా ప్రజా ప్రభుత్వంలో కొనసాగుతూ పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి వివిధ పనులను చేపట్టడం జరుగుతుందని వివరించారు.ఇప్పటికే జిల్లాలో రూ.50 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని,మరో 50 కోట్ల రూపాయలను మంజూరు చేయించి మిగిలిన రోడ్డు పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.అన్ని కులాల వారు వారివారి దేవతలు నెల కొన్న ఆలయాలకు ప్రత్యేక నిధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ రోడ్డు వద్ద రామప్ప శిల్పాలతో కూడిన సింబల్ ను ఏర్పాటు చేయడంతో పాటు శివలింగం ఏర్పాటుచేయడం జరుతుందని, ఇవి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, అదేతరహాలో ములుగులో ఐ లవ్ యు ములుగు పేరుతో సింబల్ చూడముచ్చటగా ఉందని కొనియాడారు. ఇలాంటి సింబల్ లను పర్యాటకప్రాంతంగా అభివృద్ధి చెందిన ములుగు జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ములుగు ప్రాంతానికి గట్టమ్మ గుట్ట తలమానికంగా ఉంటుందని మన ప్రాంతానికి వచ్చే ఎంపీ లు ఎమ్మెల్యేలు విశిష్ట అతిథులు భక్తులు ఉన్నత అధికారులు పర్యాటకులు మొదటగా గట్టమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనవాయితీ గా వస్తుందని అదేవిధంగా ఈ ప్రాంతంలోనే నూతనంగా సమీకృత కలెక్టరేట్ నిర్మాణం, మెడికల్ కాలేజ్,జిల్లా కోర్టు సముదాయం,గిరిజన సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణాలు జరుగుతుండటంతో ఈ ప్రాంతం ఒక సింబాలిక్ గా మారిందని పేర్కొన్నారు. ములుగు జిల్లాను ఒక హబ్ గా మార్చడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువజనోత్సవ పోటీలలో ప్రతిభ చాటిన గురుకుల విద్యార్థినులు



వరంగల్ సిటీ, నవంబర్ 13(ప్రజాజ్యోతి):
తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్, వరంగల్ ఈస్ట్ కు చెందిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు జిల్లా స్థాయి యువోత్సవంలో ప్రతిభ చాటారు. ఈ నెల 12 న నగరంలోని పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియంలో జరిగిన ఈ పోటీల్లో కళాశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో విజయాలు సాధించారు. గుంపు నృత్యం విభాగంలో బి.అక్షయ, జి.శ్రుతి, కె.సిరివల్లి, యు.అనూష, అంజలి గంగా, బి.దివ్య, ఓ.రేష్మ, రోహిణి, భవిత మొదటి బహుమతిని అందుకున్నారు. బృంద గానం విభాగంలో బి.వైష్ణవి, కె.సరిత, కావేరి, బి.స్పందన, అనూష, రజిని, జి.వైష్ణవి మొదటి బహుమతిని గెలుచుకున్నారు. వ్యాసరచన పోటీలో కె స్రవంతి మొదటి బహుమతిని పొందింది. అలాగే కవితా రచన విభాగంలో కళాశాల విద్యార్థులు మూడవ బహుమతిని సాధించారు. ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ రాధిక, వైస్ ప్రిన్సిపాల్, ఎన్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ప్రతిభ, కృషి, నిబద్ధతను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఎయిర్ పోర్టు రన్ వే విస్తరణకు సంబంధించి భూసేకరణ పరిశీలన

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**ఎయిర్పోర్ట్ భూసేకరణలో జాప్యం జరగకూడదు**

**చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలి**

వరంగల్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి) :



ఓరుగల్లు ప్రజల విమానాశ్రయం కల త్వరలోనే నెర వేరబోతోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. గురువారం ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి మామునూర్ ఎయిర్ రన్ వే విస్తరణ పనులు పరిశీలించారు. సమర్ధ నిర్వహణకు ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నక్కలపల్లి చెరువు, గాడిపల్లి చెరువు లతో పాటు ఎయిర్ పోర్ట్ కు వెళ్ళే రోడ్లను సందర్శించి పరిశీలించారు. ప్రస్తుత వర్షపాతాన్ని దృష్టిలో ఉంచుకొని ఎయిర్పోర్ట్ పరిధిలో చేపట్టబోయే నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సంబంధించి మామునూరు ఎయిర్పోర్ట్. భూ సేకరణకు సంబంధించి న పనుల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు. అనంతరం అధికారులు మ్యాప్ ద్వారా రన్ వే విస్తరణ పనులను ఎంపీ కి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో విమానాశ్రయం పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మామునూరులో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్కు ప్రణాళిక రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. ప్రయాణికుల సేవలతో పాటు కార్గో సేవలను సైతం అందించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ను రాష్ట్ర రెండో రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పక్కనే ఉన్నందున ఎయిర్ పోర్ట్ సర్వీసులు ప్రారంభమైతే వరంగల్ ప్రగతి లో దూసుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఈ ఈ రాజేందర్, ఇరిగేషన్ డీఈ మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్ అహ్మద్, ఏఈ రాజశేఖర్, సర్వేయర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# అడ్డులేదు అదుపు లేదు.. తొవ్వుడే తొవ్వుడు..

## - అధికారుల అండదండతో అక్రమ మొరం దందా.. దీనికి తోడు ఖద్దర్ చొక్కాల నేతలు..





**పర్వతగిరి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక రెవిన్యూ శివారు ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ మొరాన్ని ఇరిగేషన్ అధికారులు, రాజకీయ నేతల పేరు చేబుతు అక్రమంగా మొరం పక్క నున్న సంగెం, వరంగల్, నల్లబెల్లి, దుగ్గొండి, నెక్కొండ, నర్సంపేట తదితర మండలాలకు కు తరలిస్తున్నారు. ఇదేంటని అడిగిన వ్యక్తుల బెదిరించడం అక్రమ కేసులు బనాయించడం వారికున్న అలవాటు. ఇదే రీతిలో ప్రశ్నించిన పత్రికల రిపోర్టర్ల పై ప్రవర్తించడం అధికారులు వత్తాసు పలకడం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులపై, అక్రమార్కులపై ఫిర్యాదు చేస్తామని రైతులు గ్రామస్తులు అన్నారు. తీసుకున్న పర్మిషన్ రవ్వంత అయితే తొవ్వేది కొండంత అన్న విధంగా పది దంపర్లు రెండు హిటచ్చి మిషన్లతో తీసుకున్న అనుమతులకు అధికంగా తరలిస్తున్న మొరం దందాకు ఇరిగేషన్ ఉద్యోగి ని పెట్టి ట్రిప్పుల లెక్క రాపించడం విడ్డురంగా ఉందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. స్థానిక నేతల పేర్లు చెబుతూ ఎవరు ఏం చేస్తారు అన్న విధంగా ప్రవర్తిస్తున్నారని ఇప్పటికైనా ఇరిగేషన్ రెవిన్యూ ఉన్నత అధికారులు మొరం దందాను అడ్డుకొని అక్రమార్కుల పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అంటున్నారు.

**స్పందించని ఎస్సారెస్పీ డిఈ**
ఇరిగేషన్ అధికారులపై ఎన్నో ఆరోపణలు వస్తున్నాయి. ఎస్సారెస్పీ కెనాల్ కాల్వ ఇరువైపులా ఉన్న మొరం మట్టి గతంలో అధికారులు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో పర్మిషన్లు ఎన్నోసార్లు ఇచ్చారు... వేల కొలది క్యూబిక్ మీటర్ల మొరాన్ని ఇప్పటికే పక్కదారి పట్టించారు..ద

కానీ పర్మిషన్లు ఇచ్చేది కొంతమేరకే కానీ తవ్వేది మట్టి తరలించేది కోట్లలో కూడగట్టుకుంటున్న వ్యవస్థ వ్యవహారం అని అందరికీ తెలుసునని స్థానికులు ఆరోపిస్తుంటే దిశ ప్రతినిధి సంబంధిత అధికారి డిఈ నాసం రాజుకు ఎన్నోసార్లు ఛరవాణి ద్వారా మాట్లాడే ప్రయత్నం చేసిన కానీ సరైన వివరణ లేదు..కథా కనిసం ఫోన్ లిఫ్ట్ చేసిన దాఖలాలు లేవు.ఎన్ని క్యూబిక్ మీటర్ల పర్మిషన్ ఇచ్చారు..?! ఆ క్యూబిక్ మీటర్ల కొలతలు ఎవరు కొలుస్తున్నారు.. ఎంత మొరానికి పర్మిషన్ ఇస్తే వారు బయటకు ఎంత తరలిస్తున్నారు అనే సమాచారాన్ని ఎవరికీ తెలియకుండా గోప్యంగా ఉంచి ఇష్ట రాజ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దానికి తగ్గట్టుగా సరైన సమాచారం ఇవ్వకుండా అధికారులు ఎవరికి వారే పబ్బం గడుపుక్కుంటున్నారని సంబంధిత రైతులు స్థానికులు ఆరోపిస్తున్నారు.

# 'స్ఫూర్తి' కార్యక్రమంలో పాల్గొన్న డీఎం అండ్ హెచ్ఓ



**వరంగల్ సిటీ, నవంబర్ 13(ప్రజాజ్యోతి):**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గురువారం నర్సంపేట లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు రేపటి భావి పౌరులు, వారు ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన ఆరోగ్యము పౌష్టికాహారము అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని అన్నారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని తెలిపినారు. కార్యక్రమంలో డాక్టర్ భరత్ సైక్రియాటిస్ట్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలి కానీ,మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన, వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, ఆరోగ్యము పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగి పాటించాలని సూచించినారు. సమయ స్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతు న్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకొని సంఘములో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలి. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 14416 నెంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడపెల్లి లో సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టిక, మెడికల్ స్టోర్, ఐ ఎల్ ఆర్ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రిజిస్టర్లు కార్యక్రమల పరిశీలించినారు. అందించే సేవల గురించి తగిన సూచనలు చేస్తూ రికార్డులను తనిఖీ చేసినారు. ఎవరైనా ఉద్యోగ ధర్మమును సక్రమంగా నిర్వహించకుంటే వారి పైన సీసీఏ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, సైకియాట్రిస్ట్ డాక్టర్ బి భరత్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిసి నాగరాజ్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు బియ్యం పంపిణి

**వరంగల్ నవంబర్ 13 ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో గురువారం అయ్యప్ప స్వాములకు వారి వినతి మేరకు బిక్షకు, గాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం, ఆయిల్ క్యాన్ లను పంపిణీ చేసినాఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్ స్థానిక నాయకులు అయిన తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య,పార్టీ ముఖ్య నాయకులు సోమన్న, రాజేందర్, గిరిక సురేష్, ముద్రబోయిన శ్రీనివాస్, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబం భరోసా కలిగి ఉంది

**అర్హులైన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు**

**నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు**

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



పాలకుర్తి నవంబర్ 13/ప్రజా జ్యోతి/మండల కేంద్రం లోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహా స్వామి హలయం లో స్వామి వారినిదర్శించు కొని హలయ అభివృద్ధికి పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గురువారం 111 మంది లబ్ధిదారులకు రూ.38 లక్షల 29 వేల రూపాయల సహాయచెక్కులు, 29 మందికి ఇండ్ల మంజూరు పత్రాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రములో రేవంత్ రెడ్డి పాలన లో ప్రతి కుటుంబం ప్రభుత్వం పై భరోసా కలిగి ఉందని అనారోగ్యంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించడమే లక్ష్యంగా అరుహులైన లబ్ధిదారులకు సి ఎం సహాయనిధి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లుఇస్తుందని ప్రతి పేదవాడి కష్టాన్ని అర్థం చేసుకునే ప్రభుత్వంని అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రజల జీవితాల్లో కొంత ఉపశమనం కలుతుందన్నారు. ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరిచే దిశగా సి ఎం పలు సంక్షేమ కార్యక్రమలు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ మంజుల,బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,జలగం కుమార్, యాకయ్య,భాస్కర్, మహేందర్ రెడ్డి, ఆదినారా యణ, ఎండి మదర్, కమ్మగాని నాగయ్య, వెంకన్న, ఐలేష్,శ్రీనివాస్, కృష్ణమూర్తి వివిధ గ్రామాల అధ్యక్షులు, పార్టీ సీనియర్నాయకులు ప్రజలు పాల్గొన్నారు..

## సనాతన హిందూ సేవాసమితి వారి చేయూత

**వరంగల్ సిటీ, నవంబర్ 13(ప్రజాజ్యోతి):**



కుటుంబ పోషణ భారంగా మారిన ఓ కుటుంబానికి సనాతన హిందూ సేవా సమితి సభ్యులు చేయూతను అందించారు. సమితి 129వ సేవా కార్యక్రమంలో భాగంగా చిన్న వయసులోనే భర్త చని పోయి, పిల్లల చదువులు, పోషణ భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నగరంలోని కాశిబుగ్గ కు చెందిన గట్ల మమత కుటుంబానికి గురువారం రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు గంగిడి ధర్మారెడ్డి, మేరుగు కరుణాకర్ పాల్గొన్నారు.

## కరీమాబాద్‌లో నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుకలు

**వరంగల్ సిటీ, నవంబర్ 13(ప్రజాజ్యోతి):**




వరంగల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ (ఐ జి డి) సంస్థ ఐటీసీ సంస్థ సహకారంతో "ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా" కార్యక్రమం లో భాగంగా గురువారం నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేషనల్ ఎడ్యుకేషన్ డేను ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో జ్ఞానవృద్ధి, పోటీ భావనను పెంపొందించేందుకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. మాధవి మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆలోచనాశక్తి, సామాజిక అవగాహన, జాతీయ విలువల పట్ల చైతన్యం పెంపొందించడంలో దోహదపడతాయి అని పేర్కొన్నారు. అలాగే ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు మాట్లాడుతూ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా కార్యక్రమం ద్వారా గ్రామీణ పాఠశాల విద్యార్థులకు టెక్నాలజీ, నూతన విద్యా విధానాల పరిచయం కల్పించడం మా లక్ష్యం అని తెలిపారు. అంతిమంగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఐజీడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నెక్కొండ బస్ స్టాండ్ వద్ద భారీగా గంజాయి పట్టివేత: ఇద్దరు అరెస్ట్

**నెక్కొండ ప్రజా జ్యోతి నవంబర్ 13**



వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ప్రాంతంలో అక్రమ గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను వరంగల్ టాస్క్ ఫోర్స్ మరియు స్థానిక పోలీసులు సంయుక్తంగా చేపట్టిన తనిఖీల్లో పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం ఆధారంగా పోలీసులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. పోలీసులను చూడగానే అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన సిబ్బంది వారిని చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 4.5 కిలోల గంజాయి మరియు ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ బహిరంగ మార్కెట్‌లో దాదాపు రూ. 2 లక్షల 25 వేలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలానికి చెందిన కంపెల్లి రామకృష్ణ మరియు రావూరి వెంకటేష్గా గుర్తించారు. వీరు తక్కువ ధరకు గంజాయిని వేరే ప్రాంతాల నుంచి సేకరించి, వరంగల్ ప్రాంతంలో ఎక్కువ ధరకు విక్రయించాలని ప్రయత్నించినట్లు విచారణలో అంగీకరించారు. నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక ఎస్సై మహేందర్ తో పాటు టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశాలి వనభోజనాలకు మంత్రి సురేఖకు ఆహ్వానం

**వరంగల్ సిటీ, నవంబర్ 13(ప్రజాజ్యోతి):**



పద్మశాలి కార్తీక మాస సామూహిక వనభోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని మంత్రి కొండా సురేఖ కు పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, పోపా ప్రతినిధులు గురువారం మంత్రిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి వనభోజన ఆహ్వాన కరపత్రాలను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ నెల 16వ తేదీ ఆదివారం రోజున ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి మంత్రి సురేఖ తప్పకుండ హాజరువుతానని హామీ ఇచ్చినట్లు శామంతుల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోపా రాష్ట్ర ప్రతినిధులు ధర్మపురి రాజగోవిందు, గోషికొండ సుధాకర్, జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్, రాష్ట్ర చేనేత నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, మంతెన సునీత తదితరులు పాల్గొన్నారు.

# టిజిఓ టిఎన్జీఓస్ యూనియన్ నూతన భవనాలకు శంఖుస్థాపన

### భూమి పూజ చేసిన పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**



ములుగు జిల్లాలో (టిజిఓస్) తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టిఎన్జీఓస్) తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ భవనాలకు గురువారం పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి(టిజీఓస్) తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎం.సంపత్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,టిజిఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస రావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం మరికొన్ని కార్యక్రమాలు చేపట్టి వారికి ఏజెన్సీ ప్రాంతాలలో కూడా ఏలాంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగం చేసుకునే విధంగా సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు. ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. టిజిఓస్,టిఎన్జీఓస్ భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయుటకు వసతులు సమకూరుస్తామని ఉద్యోగుల సంక్షేమానికి కృషిచేస్తామని తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమ భవన నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి సీతక్కను కోరారు. భవనాల నిర్మాణాలకు అనుమతించిన ములుగు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఓస్ రాష్ట్ర సెక్రెటరీ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు,టిఎన్జీఓస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్య, టిజిఓ యూనియన్ సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, సంఘం నాయకులు దీప,కోల రాజేష్ గౌడ్,ఆసనాలశ్రీనివాస్ రాజ్ కుమార్,కిరణ్ కుమార్, శిరీష,కొమురయ్య,రఫిక్, ప్రవీణ్,రాజు,ప్రకాష్ రెడ్డి, యశ్వంత్ సంఘంనాయకులు అధికారులు,నాన్ గెజిటెడ్ ఉద్యోగులు,ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను ఉపసంహరించాలి

**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 13**

సమగ్ర శిక్ష ఉద్యోగులపై జారీ చేసిన తొలగింపు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్యోగులు డిమాండ్ చేశారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్సీ) ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ ు నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో పాఠ్యపుస్తకాలు మోసుకువెళ్తున్న ఆటో బోల్తాపడి విద్యార్థులు గాయపడిన ఘటనలో నిర్దోషులను బాధ్యులుగా చూపించి, ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లను టర్మినేట్ చేయాలన్న ఉత్తర్వులు రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ జారీ చేయడం అత్యంత బాధాకరమని తెలిపారు. గత దశాబ్ద కాలంగా తక్కువ వేతనాలతోనూ, నిబద్ధతతోనూ విధులు నిర్వర్తిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను ఇలాంటి ఘటనలపై బాధ్యులుగా ముద్ర వేయడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ఉద్యోగుల్లో భయాందోళన కలిగించడమే కాక, భవిష్యత్ ఉద్యోగ భద్రతపై అనుమానాలు రేకెత్తిస్తోందని అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వాన్ని మానవతా దృక్పథంతో వ్యవహరించి, తొలగింపు ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఈ డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులు లక్ష్మణ్, నరేష్, రమేష్, రాజమౌళి, మానస, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




# తొలగింపు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 13)**




సమగ్ర శిక్ష ఉద్యోగులను టర్మినేట్ చేయాలని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలోని ఎం అర్ సి కార్యాలయం ముందు భోజన విరమణ సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేసి, ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడారు. నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం (మండల విద్యా వనరుల కేంద్రం) నుంచి సాతాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన అటెండర్, విద్యార్థులను తీసుకువచ్చి పాఠ్యపుస్తకాలు తీసుకెళ్తున్న క్రమంలో ఆటో బోల్తా పడి విద్యార్థులు గాయపడిన ఘటనలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన స్థానిక ఎమ్మార్సీలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను బాధ్యులుగా చూపిస్తూ బుధవారం ఎస్ పి డి జారీ చేసిన ఉత్తర్వులు చాలా బాధాకరమన్నారు. గత 19 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో నిబద్ధతతో విద్యా వ్యవస్థ అభివృద్ధికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల మానవత్వంతో ఉండాల్సింది పోయి ఇలా దోషులుగా చూపడం సరికాదన్నారు. ఈ ఉత్తర్వులు సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల్లో తీవ్ర నిరుత్సాహం, భయాందోళనలు, ఉద్యోగ భద్రత పై సందేహం కలిగించే పరిస్థితి సృష్టించాయన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మానవతా దృక్పథంతో ఆలోచించి తొలగింపు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఐ ఈ అర్ పి సదయ్య, ఎం ఐ సి కోఆర్డినేటర్ చంద్రమౌళి, సి అర్ పి లు వసంత, అనిల్ కుమార్, మెసెంజర్ రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

## సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు

**పాలకుర్తి నవంబర్ 13 ప్రజా జ్యోతి**

కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నయని సిఐటియు జిల్లా అధ్యక్షులు హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు.గురువారం మండల కేంద్రంలో సిఐటియు సమా వేశం నిర్వహించచన అనంతరం రాజు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏడు లక్షల హమాలి కార్మికులు ఉన్నారని, జిల్లాలో వేలాది మంది కార్మికులు హమాలీ పనిపై ఆధారపడి జీవిస్తున్నారని, వారికి ఎలాంటి సౌకర్యాలతో పని భద్రత లేదన్నారు. వారి కుటుంబాలు రెక్కాడితే డొక్కాడని పరిస్థితి లో ఉన్నారని హమాలీలు మూటలు, బస్తాలు మోసి మోకాళ్లు నడుము నొప్పులతో దుమ్ము ధూళితో తీవ్ర అనారోగ్యంతోజీవనం గురవుతు న్నారని, హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబ లను ఆదుకోవాలని తెలిపారు. కేరళ రాష్టం కమ్యూనిస్టు వామపక్ష ప్రభుత్వం హమాలీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి హమాలీ కార్మికుల ఇంటి నిర్మాణం కోసం ఏడు లక్షల 80000 కేటాయిస్తుందని, ప్రమాద బీమా ను 16 లక్షల రూపాయలు అమలు పర స్తుందని, 60 సంవత్సరాలు దాటిన కార్మికునికి వ్యక్తిగత పెన్షన్ అందిస్తుందని, కేరళ ప్రభుత్వం కార్మికులకు అండగా నిలుస్తుందని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు



భిన్నంగా కార్మికుల పక్షపాతిగా వ్యవహరిస్తుందనిఅన్నారు. ఈనెల 14న జిల్లా కేంద్రంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లామహాసభను సిఐటియు కార్యాలయంలో నిర్వహిందని హమాలి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న, పరశురాములు, ఉప్పలయ్య, పెండ్లి భాస్కర్, కరీం, యాదగిరి, సమ్మయ్య, సారయ్య, సందీప్, పుల్లయ్య, అబ్బాస్, రాజు, సోమయ్య, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి పాఠశాలను ఆకస్మిక తనికి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య




**రాయపర్తి నవంబర్ 13 ప్రజా జ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మరియు మండల పరిషత్ పాఠశాలను వరంగల్ జిల్లా విద్యాధికారి రంగయ్య గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా సందర్శించి జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు స్ఫూర్తి ప్రోగ్రాంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు 10వ తరగతి విద్యార్థులను మరియు పాఠశాలలో గల విద్యార్థులు అందరితో మమేకమై విద్యార్థులునేర్చుకుంటున్నటువంటి అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చిన్నతనం నుండే క్రమశిక్షణ విధానాన్ని పాటిస్తూ ఉండాలని విద్యార్థులు ప్రతి క్షణాన్ని కూడా వృధా చేయకుండా సమయం యొక్క విలువను తెలుసుకోవాలని తల్లిదండ్రులను మరియు పెద్దలను గౌరవిస్తూ జీవితంలో ఎదిగిన తర్వాత వారు కూడా సమాజం చేత గౌరవించబడే విధంగా ఉండాలనివిద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. చిన్నతనం నుండే ఎలాంటి కష్టం వచ్చినప్పటికీ కూడా నిరాశ పడకుండా ధైర్యంతో ముందుకు సాగాలని,ఉదాహరణకు భవితా సెంటర్ కు వెళ్ళినట్లయితే అక్కడ ఉన్నటువంటి అనేక రకాలైనటువంటి శారీరక మరియు మానసిక వికలాంగత కలిగినటువంటి పిల్లలను చూసి ఎంతో ధైర్యంతో ముందు వెళ్ళవచ్చని వారు విద్యార్థులకు సూచించారు.అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలోని ఒకటవ తరగతిబోధనను పరిశీలించారు. తరగతి బోధనలో ఆ తరగతి బోధిస్తున్నటువంటి ఉపాధ్యాయురాలుఉపయోగిస్తున్నటువంటి బోధనోపకరణాలను చూసి పిల్లలకు ఇలాంటి బోధనోపకరణాలు బాగా ఉపయోగపడతాయని ప్రతి ఉపాధ్యాయుడు కూడా తరగతి గదిలో నో కాస్ట్ మరియు లో కాస్ట్ బోధనోపకరణాలు ఉపయోగించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో రాయపర్తి మండల స్ఫూర్తి ప్రోగ్రాం ఇన్చార్జ్ అయినటువంటి రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ రావుల భాస్కర రావు విద్యార్థులను ఉద్దేశించి బాగా చదివి జీవితంలో మంచి ప్రయోజకులు కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ వి బి శర్మ ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు స్వాతి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిఆర్పిలు ఎంఆర్సి సిబ్బంది బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**చెన్నారావుపేట నవంబర్13( ప్రజా జ్యోతి)**

చెన్నారావుపేట మండలోని లింగాపురం గ్రామ మాజీ ఎంపిటిసి పసునూటి రమేష్ తల్లి ఇటీవల మృతి చెందగా పసునూటి లక్ష్మి చిత్ర పటానికి నివాళ్లులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేటమాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట రూలర్ మండలోని చిన్న గురజాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుప్పాల మధు తండ్రి పుప్పాల బస్వ రాజం చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న . మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ . మండల ఉపాధ్యక్షులు భానోత్ గణేష్. నామిఓడ్ల సురేష్. మాజీ సర్పంచ్ గడ్డం రాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు వేములపల్లి కుమారస్వామి. గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకరలింగం. అజ్మీర రాములు తిక్క హరీష్. శంకర్. బొల్ల బకీయ్య. వేములపల్లి దేవేందర్ కార్యకర్తలు .తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# తడి పొడి చెత్తను వేరుగా సేకరించండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**శివనగర్ లో శానిటేషన్ తనిఖీల నిర్వహణ...**

**సెట్ బ్యాక్ నిబంధనలు పాటించేలా చూడాలని అధికారులకు ఆదేశం**



**వరంగల్ తూర్పు 13 నవంబర్ ప్రజాజ్యోతి:**

ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త ను వేరుగా సేకరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శానిటేషన్ తనిఖీల్లో భాగం గా బల్దియా పరిధి 34 వ డివిజన్ శివ నగర్ లో కమిషనర్ ఆకస్మికం గా శానిటేషన్ తనిఖీ లతో పాటు పోతన నగర్ లో గల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను పరిశీలించారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి స్వచ్ఛ ఆటో రూట్ ఆప్టిమైజేషన్ ప్రకారం తిరుగుతుందా? స్వచ్ఛ ఆటో పరిధి లో ఉండే 600 గృహాలకు 4 సిబ్బందిని నియమించి వారి విధులు నిర్వహించుకుంటూ స్వచ్ఛ ఆటో కు చెత్తను అందజేస్తున్నారా? లేదో చూసుకోవాలని ప్రజలు తడి పొడి చెత్త ను వేరు గా అందించేలా చూడాలని బిల్డింగ్ అనుమతులు మంజూరు చేసే క్రమం లో సెట్ బ్యాక్ నిబంధనలు పాటిస్తున్నారా లేదో పరిశీలించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.స్మార్ట్ గార్బేజి వర్నరబుల్ పాయింట్స్ లేకుండా ప్రతి ఇంటి నుండి చెత్త ను విధి గా సేకరించాలని కమిషనర్ అన్నారు.అనంతరం పోతన నగర్ లోగల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను సందర్శించి స్వచ్ఛ ఆటోల పనితీరు కంటైనర్ ల పని విధానం ను అడిగి తెలుసుకొని కొత్త గా ఏర్పాటు చేయబోయే బయో కంపోస్ట్ షెడ్ ను కమిషనర్ ఈ సందర్భం గా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఏ సిపి ఖలీల్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను ఏ ఈ హబీబ్ టిపిబిఓ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీల హక్కులకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**ఏటూర్ నాగారం నవంబర్ 13 ప్రజా జ్యోతి**



విద్యార్థినిల హక్కులకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దాసగాని సుమ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ములుగు జిల్లా గర్ల్స్ కన్వెంక్షన్ ఏటూర్ నాగారం మండల కేంద్రం లోని డిగ్రీ కళాశాల లో జిల్లా అధ్యక్షుడు రవి తెజ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధి గా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దాసగాని సుమ పాల్గొని మాట్లాడుతూ మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్ని అన్నారు.మహిళల విద్యార్థినీల పైన అత్యాచారాలు మానభంగాలు పెరిగిపోయాయని అదేవిధంగా ప్రతి నిమిషానికి మహిళల పైన దాడులు జరుగుతూనే ఉన్నాయని వాపోయారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సేఫ్టీ నాప్కిన్స్ అందించాలని ప్రభుత్వాలను కోరారు. ఈ రాష్ట్ర విద్యార్థినీలకు ఎస్ఎఫ్ఐ అండగా ఉంటూనే ఆడపిల్లలను పుట్టనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో విద్యార్థినిలకు అందజేస్తామన్న స్కూటీల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.సంక్షేమ హాస్టల్లో విద్యార్థిని లకు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి విద్యారంగానికి దేశం లో నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని ఉన్నారు. విద్యారంగంలో పేద ధనిక అనే భావనను తీసుకురావడం సరికాదని అన్నారు.అనంతరం నూతన కన్వినింగ్ కమిటీ 10మంది తో ఎన్నుకున్నారు జిల్లా కన్వీనర్ గా మధులత కో-కన్వీనర్ గా మనస స్రవంతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలు నాయకులు మమతా రామలక్ష్మి మనవిత దామిని జ్యోష్నా కావ్య శభానా తదితరులు పాల్గొన్నారు

# ములుగు అంటేనే పర్యాటక ప్రాంతం

**అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి**

**ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కండ్ల లాంటివి**

**పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ములుగు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలంలోని పాలంపేట రామప్ప సరస్సు లో 13 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన ద్వీపం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర.గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రామప్ప సరస్సు లో ద్వీపం అభివృద్ధి చేయటానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా శివుడి విగ్రహం ఏర్పాటు చేయడానికి, చెరువు మధ్యలో 20 ఎకరాల స్థలం ఉండగా ఏడు ఎకరాలలో టూరిజం శాఖ ద్వీపం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. రామప్ప సరస్సులో ఎంత నీరొచ్చినా ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పనులు పూర్తి చేయడం జరుగుతుందని, సహజ సిద్ధమైన ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికంగా యోగ, పూజలు,శివతాండ నృత్యాలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రామప్పకు ఇప్పటికే యునిస్కో గుర్తింపు వచ్చిందని, ఆలయ సమీపంలో ఆడిటోరియం నిర్మాణం పూర్తి కావడమే కాకుండా ఆలయాల పునరుద్ధరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని తెలిపారు.ములుగు మండలం ఇంచర్ల గ్రామ సమీపంలో 35 కోట్ల రూపాయలతో హంపి థియేటర్ ను ఏర్పాటు చేసి హస్తకళల తయారీకి అవకాశం కల్పించడం జరుగుతుందని, 125 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా పాఠశాల భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు.అదే ప్రాంతంలో విలేజ్ పార్క్ తో పాటు నూనె తయారు చేసే కంపెనీ ఏర్పాటు కాబోతున్నదని, గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సులో మరికొన్ని ఐలాండ్ లా నిర్మాణం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తాడువాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల పున నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, మంగపేట మండలం మల్లూరు లోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. బోగోత



జలపాతం వద్ద పర్యాటకులపై నీరు పడే విధంగా వంతెనలను ఏర్పాటుచేయబోతున్నామని, బ్లాక్ బెర్రీ ఐలాండ్ తిరిగి ప్రారంభించడం జరిగిందని అన్నారు.ములుగు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్ల ఏర్పాటుతో పాటు లింకు రోడ్ల పనులను పూర్తి చేయడం జరిగిందని, ఆయా గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచామని అన్నారు. వచ్చే డిసెంబర్ కాలానికి తాము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని,ప్రజా సంక్షేమం, ప్రభుత్వ అభివృద్ధి తమకు రెండు కలలాంటిమని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో ములుగు నియోజకవర్గ ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరమే విద్య, వైద్యం, అభివృద్ధి, పర్యాటక ప్రాంతం అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.రాష్ట్రంలోనే ములుగు జిల్లాను అభివృద్ధిలో ముందు స్థానంలో నిలిచేలా కృషి చేస్తున్నామని, కాకతీయులు, సమ్మక్క సారక్క తిరిగిన ఈ ప్రాంతం ఎంతో చరిత్ర కలిగి ఉందని వివరించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నదని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను చురుకుగా కొనసాగించి భావితరాల వారికి అందిస్తామని,తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సీతక్క కోరారు.రామప్ప సరస్సులో మరో శివుని విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఇంజనీరింగ్ డిఈ ధనరాజ్, ఏ ఈ విజయ్, తహసిల్దార్ గిరిబాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల తొలగింపు

# ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలి..!


**- జిల్లా అధ్యక్షుడు దొనికల శ్రీధర్**

సంగెం,నవంబర్13(ప్రజాజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోని మానవతా దృక్పథంతో వ్యవహరించాలని జిల్లా అధ్యక్షుడు దొనికల శ్రీధర్ అన్నారు.గురువారం రోజున తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సంగే%శీ% మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దొనికల శ్రీధర్ మాట్లాడుతూ..నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో పాఠ్యపుస్తకాలు మోసుకొస్తున్న ఆటో బోల్తా పడి విద్యార్థులు గాయపడిన ఘటనలో బాధ్యులుగా చూపిస్తూ,సమగ్ర శిక్ష ఉద్యోగులైన ఎంఐఎస్ కోఆర్డినేటర్ జి.స్వామి,కంప్యూటర్ ఆపరేటర్ శివలింగం,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ డి.రాములు యాదవ్ లను టర్మినేట్ చేయాలన్న ఉత్తర్వులు స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జారీ



చేయడం చాలా బాధాకరం అని అన్నారు.గత దశాబ్ద కాలంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తక్కువ వేతనాలతోనూ,విధుల్లో నిబద్ధతతోనూ వ్యవహరిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు.ఇటువంటి అనూహ్య ఘటనను కారణంగా చూపి,నిర్దోషులను బాధ్యులుగా చూపడం ఉద్యోగుల్లో తీవ్ర నిరుత్సాహం ఉద్యోగ భద్రత పై సందేహం కలిగించే పరిస్థితిని సృష్టించింది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి తొలగింపు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పక్షాన విజ్ఞప్తి చేస్తోంది.ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెస్ కోఆర్డినేటర్ మల్లేశం,కంప్యూటర్ ఆపరేటర్ మొగిలి,సిఆర్పిలు శంకర్,సారయ్య తదితరులు పాల్గొన్నారు

## నిశ్చితార్థంలో కాబోయే వదు వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి దయాకర్ రావు



**పాలకుర్తి నవంబర్13/ ప్రజా జ్యోతి**

మండల కేంద్రం లోని ప్రగతి విద్యాలయం కర స్పాండెంట్ వీరమనేని మంజుల–వెంకటేశ్వర్ రావు కుమార్తె వర్ష–విష్ణు నిశ్చిత్తార్థం మండల కేంద్రంలోని క్లాసిక్ గార్డెన్ వేడుకలోగురువారం పాల్గొని కాబోయే నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారితో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్,మాజీ జడ్పి టిసిపుస్కూరి శ్రీనివాస రావు, బానోత్ మహేందర్ నాయక్, కడుదుల కరుణాకర్ రెడ్డి, కమ్మగాని నాగన్న వీరమనేని సోమేశ్వర్ రావు,లకావత్ వెంకట్,పందినబోయిన శ్రావణ్,సురేష్ నాయక్, నాగరాజు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ముగింపు సభ కరపత్రం ఆవిష్కరణ

**వేములవాడ, నవంబర్ 14:**

ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 26న జరిగే సిపిఐ పార్టీ వందేళ్ల ముగింపు సభను విజయవంతం చేయాలనినియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వేములవాడలో మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం ముగింపు సభ కరపత్రం ఆవిష్కరించారు. దీనికి ముఖ్య అతిథిగా సీపీఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్ విచ్చేశారు. ఈ సందర్భంగా కాడారి రాములు మాట్లాడుతూ ఈ నెల 16,17వ తేదీలలో వేములవాడకు వస్తున్న సీపీఐ పార్టీ బస్సు జాతాకు కార్మికులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 100 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో వేలాది ఎకరాల భూములు పంచిన ఘన చరిత్ర సీపీఐ పార్టీ దని, పేదల హక్కుల కోసం నిరంతరం పాటుపడే పార్టీ అని చాటి చెప్పారు. ఈ ర్యాలీలో పాల్గొంటు, బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడాతో పాటు 40 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎల్ల దేవరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కేవి అనసూర్య, వేములవాడ రూరల్ మండల కార్యదర్శి శ్రీరాముల నర్సయ్య, పెంట మల్లయ్య, వావిలాల నర్సయ్య, గూడెం కనకయ్య, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ స్టాండ్ లో పోలీసుల విస్తృత తనిఖీలు

**కరీంనగర్ క్రైం,నవంబర్ 13,ప్రజాజ్యోతి:**ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటన దృష్ట్యా, నగర ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా గురువారం రాత్రి కరీంనగర్ బస్ స్టాండ్,కార్గోలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.మెటల్ డిటెక్టర్లు, బాంబు,డాగ్ స్క్వాడ్ బృందాల సహాయంతో కార్గోలో పార్సల్లతో పాటు అనుమానాస్పద వస్తువులను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.కార్గో సర్వీస్ సెంటర్‌లు పరిశీలించి పంపబడుతున్న పార్శిళ్ల వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ నగర ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికావద్దని పోలీసులభద్రతాచర్యలకుపూర్తిగా సహకరించాలనికోరారు.

## జీవితంపై విరక్తితో వృద్ధురాలు ఆత్మహత్య

**జమ్మికుంట, నవంబర్13( ప్రజాజ్యోతి ):**గత కొంతకాలంగా కడుపునొప్పిని భరించలేక బాధపడుతూ జీవితం పై విరక్తితో బావిలో దూకి వృద్ధురాలు మృతి చెందిన ఘటన జమ్మికుంట మండలంలో చోటు చేసుకుంది. పట్టణ సిఐ రామకృష్ణ తెలిపిన ప్రకారం.. సైదాబాద్ కి చెందిన ముష్కే రాధమ్మ (68) కొన్ని రోజులుగా కడుపునొప్పి, జ్వరంతో బాధపడుతూ బుధవారం ఇంట్లో నుండి వెళ్ళిపోయింది. కోరపల్లి వ్యవసాయ బావిలో గురువారం ఉదయం మృత దేహం కనిపించినట్లు కుమారుడు ముష్కే తిరుపతి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.